# <u>పునరావాస పాలసీ ముసాయిదా</u>
# <u>సంగ్రహము</u>

జూన్ 2014 లో భారత పార్లమెంటుచే ఆమోదించబడిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టము 2014 ప్రకారము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము తెలంగాణ మరియు శేష ఆంధ్రప్రదేశ్ గా విభజించబడినది . నూతన రాష్ట్ర పరిపాలన, నూతన రాష్ట్ర పరిపాలనా కేంద్రముల నిర్వహణ కొరకు రాజధాని నగరముగా అమరావతిని ప్రకటించటం జరిగింది. నూతన రాజధాని యొక్క విస్తీర్ణమును, స్థలమును దానియొక్క చారిత్రక ప్రాధాన్యత, కీలక ప్రాంతములో ఉండటం, ఆర్ధిక సుస్థిరత, సుశిక్షితులైన నైపుణ్యాంకల కార్మికుల లభ్యత, పెరిగే జనాభాకు నగరానికి అవసరమైన నీటి లభ్యతలవంటి అంశములను పరిగణనలోకి తీసుకుని నిర్ణయించటం జరిగింది.

నూతన రాజధానికి 30 కిలోమీటర్ల' దూరములో విజయవాడ, 18 కిలోమీటర్లదూరములో గుంటూరు ఉన్నాయి. చక్కటి, బలమైన రోడ్డు వ్యవస్థ, రవాణా వ్యవస్థ, రైలు మరియు విమాన రవాణా వ్యవస్థలతో రాజధాని ప్రాంతం చక్కగా పరిపుష్టమైయున్నది . (విజయవాడ మరియు గుంటూరునగరాలు ప్రధాన రైల్వేస్టేషన్లు కలిగియున్నాయి). జాతీయరహదారి నెంబరు 30, 16 మరియు 65 ఈ ప్రాంతంగుండా వెళ్తున్నాయి, మరియు విజయవాడ నగర సమీపములో ఒక ప్రాదేశిక విమానాశ్రయం కలదు. దీనిని అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేస్తున్నారు . ఇంతేకాక ప్రతిపాదిత సముద్రనౌకాశ్రయం విజయవాడ సమీపములోని మచిలీపట్నంలో కలదు. రాజధానియొక్క ఆర్ధిక వ్యవస్థ, ప్రధానముగా వ్యవసాయాదారితము . (ప్రత్తి మరియు చెరుకు , పప్పుధాన్యాలు, సుగంధద్రవ్యాలు మొదలైనవి ఈ వ్యవసాయ ఉత్పత్తులలో భాగములు ) మరియు వాణిజ్యము నిర్మాణము, ఆతిధ్యరంగాలు, కూడా ముఖ్యమైనవి. ఇంతేకాక అవ్యవస్థీకృత రంగ పరిశ్రమలు ముఖ్యముగా ఫుడ్ ప్రాసెసింగ్ , చేనేత మరియు లోహేతర ఖనిజాలు, ఔషధాలు, ఆక్వాకల్చర్, మొదలైనవిఈ ప్రాంతంలో విస్తరించి ఉన్నాయి. అమరావతి నగరం మరియు చుట్టుప్రక్కల ప్రాంతాలు కృష్ణానదితీరంలో ఉండటమేకాక అనేక దర్శనీయ దీవులు, వివిధ మతాల సాంస్కృతిక స్థలాలతో, అనగా దుర్గాదేవి దేవాలయం, బౌద్ధ స్తూపములు, ఉండవల్లి గుహలు, మొదలైనవాటితో పరిపుష్టం అయివున్నాయి.

రాజధాని ప్రాంత ప్రకటన వెలువడేనాటికి ఈ ప్రాంతం ప్రధానముగా వ్యవసాయక పంటలతో ముఖ్యముగా వాణిజ్య ఉత్పత్తులతో ఉండేది . గుంటూరుజిల్లాలో తుళ్ళూరు, మంగళగిరి మరియు తాడేపల్లి మండలాలకు చెందిన 25 గ్రామాలలోను అమరావతివిస్తరించబడింది. 2011 సం||లో ఈ ప్రాంత జనాభా మొత్తము సుమారు లక్ష.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమగు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసినదిగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థను (APCRDA)ఆదేశించగా తదనుగునముగా రాజధానినగర అభివృద్ధి ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. ప్రపంచబ్యాంకు నిధులతో "అమరావతి సుస్థిర రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్టు" ఎంపిక చేయబడిన రంగాలు / క్షేత్రాలలో నగరస్థాయి వ్యవస్థాపనా సౌకర్యాలను మరియు వాటియొక్క నగరస్థాయి పరిపాలన సామర్ధ్యాలను పెంపు చేయటం వంటి విషయాలపై పనిచేస్తుంది . ఈ ప్రాజెక్టుయొక్క మొత్తము బడ్జెట్ విలువ 715 మిలియన్ అమెరికన్ డాలర్లు కాగా అందులో 300 మిలీయన్ డాలర్లు అంతర్జాతీయ పునర్నిర్మాణ మరియు అభివృద్ధి బ్యాంకు(IBRD) వారు ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు (AIIB) వారు 200 మిలీయన్ డాలర్లుమరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 215 మిలీయన్ డాలర్లు అందిస్తారు . ఈ

రాజధాని అభివృద్ధిలో వ్యవస్థాపన నిర్మాణంలో వివిధ సంస్థల అభివృద్ధికి గాను రాబోవు 10 సం||ల కాలంలో అవసరమయ్యే 6-7 బిలియన్ డాలర్లలో ఈ ప్రతిపాదిత ఋణము ఒకచిన్న భాగం మాత్రమే. మొత్తం మాస్టర్ ప్లాన్ అభివృద్ధిలో ఈ ఋణం కేవలము 5 – 10 శాతం రాజధానిప్రాంత పనులకు తోడ్పడుతుంది.మాత్రమే ఇన్వాల్వ్ కాబడుతున్నది . ప్రస్తుత మరియు భవిష్యత్తులో అమరావతి ప్రాంతములో ఎంపిక చేయబడిన ప్రాంతములలో ప్రజలు ఈ ప్రాజెక్టుద్వారా లబ్ది పొందుతారు . ఈ ప్రాజెక్టును "A" క్యాటగిరి ప్రాజెక్టుగా వర్గీకరించటం జరిగింది.

ఈ ప్రాజెక్టుకింద ఆర్థిక సహాయము పొందే కార్యక్రమాలు (1) రాజధానినగరం మొత్తమును అనుసంధానంచేసే భవిష్యత్తు రోడ్డునెట్వర్క్ (2) వరదనిర్వహణ నెట్వర్క్ పై పెట్టుబడి (3) అభివృద్ధిచేయబడే గ్రామీణ వ్యవస్థాపన . ప్రాజెక్టు అప్ప్రైజల్ సమయానికి ప్రాజెక్టుకింద ఆర్థిక సహాయము చేయబడే వివిధ పెట్టుబడులను గుర్తించలేదు. తదనుగుణముగా గుర్తించబడిన కొన్ని రంగాలలో పర్యావరణ నిర్వహణ ప్రణాళికలు, పునరావాస కార్యాచరణ ప్రణాళికల తొ కూడిన రక్షక ఉపకరణములను తయారు చేయడం జరిగింది. ముఖ్యముగా నిర్మాణంలోవున్న 10 ప్రాధాన్యత రహదారులు, వరద నివారణ నిర్వాహణ ప్రణాళికలు ముందస్తుగా తయారీలోఉన్నవి. రోడ్డుపనులు, వరద నిర్వహణపనులు మరియు గుర్తించబడిన గ్రామీణ అభివృద్ధి పెట్టుబడుల విషయములో అమలుచేయవలసిన పునరావాస కార్యాచరణ ప్రణాళిక గురించి మార్గ దర్శక సూత్రాల గురించి పునరావాస పాలసీ ముసాయిదా వివరిస్తుంది మరియు బ్యాంకు పెట్టుబడితో అమలుచేయబడే కార్యక్రమములకు అవసరమైన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక యొక్క సూత్రాలను, విధానములను ఏర్పాట్లను ఈ పునరావాస పాలసీ ముసాయిదాలో పొందుపరచడమైనది . ఈ పునరావాస పాలసీ ముసాయిదానందు మార్గ దర్శక సూత్రాలకు లోబడి అందుకు అనుగుణంగా ప్రాజెక్టునందలి అంశాలు , పరిష్కారములు, వాటియొక్క విశ్లేషణను పునరావాస పాలసీ ముసాయిదా నిర్వహిస్తుంది . ఇచ్చారహిత పునరావాసముపై ప్రపంచబ్యాంకు యొక్క ఆపరేషనల్ పాలసీ నెం. 4.12 కు అనుగుణంగా ఈ పునరావాస పాలసీ ముసాయిదా మరియు తదనంతర పునరావాస కార్యాచరణ ప్రణాళికలు ఉంటాయి.

మాస్టర్ ప్లాన్ ప్రకారం అమరావతిని అభివృద్ధి చేయడానికిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు 217 చదరపు కిలోమీటర్ల ప్రాంతం కావలసియున్నది . ఇందుకొరకు 3 పద్ధతులలో భూమి నిర్వహణ యంత్రాంగం ద్వారా భూమిని సేకరించటం జరుగుతున్నది . (1) భూసమీకరణ పథకం – ఇందులో భూయజమానులు తమయొక్క భూములను అప్పగిస్తారు. అందుకు ప్రతిఫలముగా వారికి రాజధాని ప్రాంతంలో ఎక్కువ విలువ కలిగిన అభివృద్ధిచేసిన చిన్నభూమిని వారికి రిటర్నబుల్ ప్లాటుగా తిరిగి ఇస్తారు. ఇంతేకాక వారికి వార్షిక కౌలు , జీవనోపాధుల అభివృద్ధి కార్యక్రమాలు స్వయం ఉపాధి కార్యక్రమాల క్రింద సహాయం చేయబడతాయి. (2) సంప్రదింపుల పరిష్కారం – భూమి సేకరణ పునరావాస రీసేటిల్మెంటు 2013 చట్టము నందలి నియమ నిబంధనలకు లోబడి ప్రభుత్వము , భూయజమానులు పరస్పర అంగీకరించిన నిబంధనలకు అనుగుణంగా భూమికి భూమి , నగదు పరిహారం, పునరావాస సహాయం చెల్లించబడుతుంది. ఈ రెండు విఫలంచెందితే అప్పుడు (3) 2013 సం||నాటి భూసేకరణ పునరావాస రీసేటిల్మెంటు చట్టము ప్రకారంభూసేకరణ చేయబడుతుంది . ఇందులో భూమికి పరిహారం చెల్లించబడుతుంది. ఇవి అన్నీ కూడా ప్రపంచ బ్యాంకు ఆపరేషనల్ పాలిసీ 4.12 కు అనుగుణంగా ఉంటాయి.

ఈ అన్నిరకాల భూ సమీకరణ / సేకరణ కార్యక్రమాలు (1) భూములు కోల్పోయిన భూయజమానులను (హక్కుకలవారు) (2) భూమిపై కౌలుదారులు, వ్యవసాయ కూలీలు (3) ప్రభుత్వ ఎస్సైన్డ్ భూములపై

గల వ్యవసాయదారులు మరియు (4) గ్రామాలలోగల భూములపై స్థలాలను ఆక్రమించుకుని జీవిస్తున్నవారు అందరినీ ప్రభావితం చేస్తాయి . వీరందరిలోకి ప్రత్యేకంగా "అపాయకర స్థితిలో" (వల్నరబుల్) ఉన్న గ్రూపులవారిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల్సివుంది . వారు – (1) స్త్రీలు (2) వయసుమీరినవారు (3) షెడ్యూలు కులము / తెగలకు చెందినవారు. ఈ ప్రాజెక్టుకింద ప్రభావితం కాబడే వ్యక్తులు అందరి గురించి బ్యాంకు పాలసీ మరియు లక్ష్యాలను అనుగుణంగా ప్రాజెక్టు గణన చేసి వారందరికీ బ్యాంకుపాలసీకి అనుగుణంగా అవసరమగు సహాయం మరియు జీవనోపాదుల నెలకొల్పనకై కృషి చేస్తుంది.

పునరావాస పాలసీ ముసాయిదా రూపకల్పన చేసే సమయములో (1) 10 ప్రాధాన్యతరోడ్లు మరియు (2) వరద నిర్వహణపనుల కొరకు చేపట్టే భూసేకరణ ప్రభావాలను గుదిగ్రుచ్చి పట్టిక (A) లో పేర్కొనటం జరిగింది. తదుపరి చేపట్టే గ్రామ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అబివృద్ధి ప్రాజెక్టువల్ల సంభవించే ప్రభావాల గురించి ఇంకా తెలియదు.

పట్టిక – ఎ – భూసమీకరణ ప్రభావాలు – బ్యాంకు నిధులతో చేపట్టబోయే రోడ్లు మరియు వరద నివారణ చర్యలు

| | Number of land-owning families affected by 10 priority roads financed by WB | Area required for 10 priority roads financed by WB (acres) | Number of land-owning families affected by WB-financed flood management works | Area required for WB-financed flood management works (acres) | Total number of land- owning families affected by WB-financed investments | Total area required for WB-financed roads and flood managemen t works (07/2018) (acres) |
|---|---|---|---|---|---|---|
| **LPS** | 1,757 | 1,002.6 | 1,754 | 1,131.3 | 3,511 | 2,133.9 |
| **2013 LARR Act** | 71 | 27.7 | 110 | 75.5 | 181 | 103.2 |
| **Negotiated Settlements** | 176 | 17.4 | 27 | 10.4 | 203 | 27.8 |
| **Government land**** | 38 | 53.8 | ---- | 811.11* | 38 | 864.9 |
| **Total** | **2,042** | **1,101.5** | **1,891** | **2028.3** | **3,933** | **3,129.8** |
| **Number of landless families impacted by land assembly processes: 21,374 families** | | | | | | |

## అమరావతిలో వినియోగించిన భూసేకరణ విధానము మరియు ఆపరేషనల్ పాలసీ 4.12 లో వాటియొక్క ఏకీకృతం / సమగ్రత

1. భూసమీకరణ పథకం (LPS) – ఆంధ్రప్రదేశ్ రాజధాని అభివృద్ధిప్రాధికార సంస్థ చట్టం 2014 మరియు ఆంధ్రప్రదేశ్ రాజదాని నగర ఎల్.పి.ఎస్.రూల్స్ 2015 యందు దీనికి సంబంధించిన అర్హతల పట్టిక కలదు. దానిని అనుబంధం-2 గా జతచేయడమైనది. భూసమీకరణ పథకంలో చేరుటకు అంగీకరించిన భూయజమానులు వారు తిరిగి పొందిన ప్లాట్లు యొక్క మార్కెట్ విలువ రూపములో లబ్ది పొందినారు. వారికి తిరిగి ఇవ్వబడిన ప్లాట్లు పరిమాణంలో చిన్నవి అయినప్పటికీ భూమియొక్క వర్గీకరణను గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణప్రాంతంగా మార్పు చేయుటద్వారా (నివాస మరియు వాణిజ్య) అభివృద్ధి చేసిన వ్యవస్థాపక సౌకర్యాలకు చేరువ

కావటంద్వారా, అందిపుచ్చుకోవటంద్వారా వారియొక్క పూర్వపు భూమి యొక్క విలువకంటేఎక్కువమొత్తములో లబ్ది పొందారు. సరాసరి 2017 లో భూమియొక్క విలువమీద 2.7 రెట్లు లబ్దిని వారియొక్క రిటర్నబుల్ ప్లాట్ ద్వారా పొందారు . పట్టణ స్థలాల విషయమై ప్రభుత్వ మార్గ దర్శక సూత్రాల ప్రకారం 2018 తొలినాళ్ళలోనే మార్కెట్ రేట్ల ప్రకారం భూసమీకరణ లో భూమి యజమానులు పొందిన భూమివిలువ చాల ఎక్కువ. ఈ సమాచారం యావత్తు 2018 సంవత్సరపు సమాచారం మరియు మార్కెట్ విలువ కంటే 7-28 రెట్లు ఎక్కువ ధరకు జరిగిన విక్రయాల వలన ధ్రువపరచడమైనది.

అంతర్జాతీయ అనుభవాల ప్రకారం, ఒక్కసారి నగరం అభివృద్ధిచెందినట్లైతే ఈ విలువలు మరింతగా పెరుగుతాయి. రైతులు రిటర్నబుల్ ప్లాటు మాత్రమే కాక మే 2015 నుంచి పొలాలకు వార్షిక కౌలు ప్రభుత్వం నుండి పొందుతున్నారు. రిటర్నబుల్ ప్లాటును విక్రయిన్చుకున్న సందర్భములో మినహా రాబోవు ఆరు సంవత్సరముల కాలము అదనపు ఆడాయమును సుస్థిరమైన ఆదాయమును లబ్దిని పొందగలుగుతారు. కాబట్టి భూయజమానులు వారియొక్క భూమికి తగినంత పరిహారాన్ని / లబ్దిని పొందినారు. ఇలాంటి లావాదేవి వలన భూయజమానులకు చక్కటి ఆర్థిక లాభమును పొందినారు. అంతేకాక మార్పు చెందుతూ గ్రామీణ ప్రాంతంనుండి నగరీకరణ చెందుతున్న అమరావతి ప్రాంతంలో ఒక పట్టణ ఆర్థికరంగ ప్రాంతంలో, మెరుగుపరచబడిన జీవనప్రమాణాలతో అభివృద్ధిచెందిన ఆర్థిక అవకాశాలు నివసించే ప్రాంతంలో అవకాశాన్ని కల్గియున్నారు.

2. సంప్రదింపుల ద్వారా పరిష్కార విధానము - సంప్రదింపుల ద్వారా పరిష్కార విధానముయొక్క పట్టికను అంబంధం-3 లో పేర్కొనబడింది. సంప్రదింపుల ద్వారా పరిష్కార విధానముయొక్క సమీక్షలో (1) భూమికి భూమి తీసుకొనబడిన ప్రస్తుత షెడ్యూలు రేట్ల ప్రకారం నిర్మాణం యొక్క విలువకు రెండు రెట్లు విలువ పరిహారమునుగాను ఇవ్వబడుతుంది. కావున ఇది బ్యాంకుయొక్క పాలసీలో ప్రత్యామ్నాయ విధానమునకు సరిపోలుతుంది మరియు (2) నిర్మాణాల విషయములో బ్యాంకు విధానాల ప్రకారము తరుగుదల విలువ కూడా పునరావాస పాలసీ ముసాయిదలో పేర్కొనబడిన ప్రకారం ప్రత్యేకముగా ఇవ్వవలసి ఉంటుంది. గైకోనబడిన స్థలానికి సమానమైన స్థలాన్ని సమీపప్రాంతంలో గాని, అమరావతిప్రాంతంలో గాని అభివృద్ధిచేసి ఇవ్వవలెను. ఇందుకు అదనముగా రవాణా అలవెన్సు ఇవ్వటం జరుగుతుంది. ఇవన్నీకూడా ప్రజలకు వారియొక్క జీవన పరిస్థితులు మెరుగుపరచుకోనేందుకు ముఖ్యముగా రాజధాని పూర్వ స్థాయిలో జీవన స్థాయిని నిర్వహించుకోవడానికి లేదా అభివృద్ధిచేసుకోవడానికి వినియోగపడతాయి.
3. 2013 నాటి ఎల్.ఎ.ఆర్.ఆర్. చట్టం ప్రకారం భూసేకరణ – భూసేకరణ యొక్క మాట్రిక్స్ ను అనుబంధం -4 లో పొందుపరచడమైనది. బ్యాంకుయొక్క విదానములలో 2013 నాటి భూసేకరణ చట్టమును పరిశీలనచేస్తే ఈ దిగువ వ్రాయబడిన అంతరాలు కనిపెట్టబడినవి:
    a. నిర్మాణాల విలువను లెక్కించడంలో ప్రస్తుతం అమలులో ఉన్న రాష్ట్ర షెడ్యూలురేట్లను తీసుకొనడం జరిగింది. మరియు తరుగుదల విలువను లెక్కించి ప్రభావిత వ్యక్తులకు చెల్లింపు చేయడం జరిగింది.
    b. ప్రభావిత వ్యక్తుల అర్హత, వారి అవసరాల గుర్తింపు విషయానికి సంబంధించిన నిర్ధారిత తేది నిర్ణయం టైటిల్ లేని వారి విషయములో ఈ నిర్ధారిత తేదిని 2013 భూసేకరణ చట్టం ప్రకారము సేకరణకు ముందు మూడు సంవత్సరాలుగా ఉంది. టైటిల్ దారుల విషయములో ఈ తేది ప్రాథమిక నోటిఫికేషన్ జారి చేసిన తేదిగాగుర్తించడం జరిగింది. మరియు
    c. ప్రభుత్వ స్థలాలు భూములు ఆక్రమించుకున్నవారి విషయములో ఎలాటి సహాయము లేదు.

ఈ అంతరాలను పరిష్కరించేందుకుగాను ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ మరియు బ్యాంకువారు ఈ దిగువ తెలిపిన విషయంలో ఏకీభవించడం జరిగింది.

- నిర్మాణాల విషయంలో ఎల్.ఎ.ఆర్.ఆర్. చట్టము ప్రకారం తరుగుదల తీయకుండా పరిహారము చెల్లించుట
- బ్యాంకు ప్రాజెక్టు విషయములో టైటిల్ లేనివారి విషయములో గతములో జరిగిన సామాజిక ఆర్థిక గణన యొక్క జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకొనుట , టైటిల్ దారుల విషయంలో ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయబడిన తేదీని ప్రాతిపదికగాతీసుకొనుట మరియు
- ప్రభుత్వ స్థలాలను భూములను ఆక్రమించుకున్నవారి విషయములో ఎల్.పి.ఎస్. మరియు సంప్రదింపుల ద్వారా పరిష్కార విధానము ద్వారా పరిహారం చెల్లించుట (ఎ) ఎవరైతే వ్యవసాయ భూములపై ఆధారపడి జీవిస్తున్నారో వారికి తక్కువ పరిమాణంలో రిటర్నబుల్ ప్లాట్లు అందచేయుట మరియు ఎల్ .పి.ఎస్ విధానం ప్రకారం పెన్షన్లు చెల్లించుట (అనుబంధం-2 చూడుడు) మరియు (బి) ఎవరైతే గ్రామాలలోని ప్రభుత్వ స్థలాలపై నివసిస్తున్నారోవారికి సంప్రదింపుల ద్వారా పరిష్కార విధానము ప్రకారం గృహములను, మరియు మధ్యంతర ఆలంబనను అందజేయుట (అనుబంధం-3 చూడగలరు)

4. భూమిలేని వ్యవసాయ కూలీలు – అమరావతి అభివృద్ధికొరకు భూమిని సేకరించడం ద్వారా రాజధాని ప్రాంతంలో పనిచేస్తున్న భూమిలేని వ్యవసాయ కార్మికులు వారియొక్క ప్రాథమిక ఆదాయ వనరులను కోల్పోయారు. భూమిలేని వ్యవసాయ కార్మికులు ఈ అభివృద్ధి ప్రాజెక్టువలన ప్రభావితం కాబడినారు. భూమిలేని వ్యవసాయ ఉపాధిపై వారు సంపాదిన్చినట్టి వేతనాలకు ప్రస్తుతం వారికి లభిస్తున్న ప్రత్యామ్నాయ పనులవలన లభిస్తున్న ఆదాయమునకు మధ్య ఉన్న అంతరమును పరిపూర్తి చేయుట అనేది ఒక ప్రధాన అంశంగా పైకి వచ్చింది. ఆపరేషనల్ పాలసీ 4.12 అనేది ప్రాజెక్టుకు మాత్రమే సంబంధించిన మౌలిక అంశము అయినప్పటికీ ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టుయొక్క పరిధులకు లోబడి పరిధుల వెలుపల ఉన్న భూమిలేని వ్యవసాయ కార్మికులను వేరుపరచి చూడటం అనేది ఒక పెద్ద సవాలుగా మారింది. అందువలన జులై 15 2018 నాటికి ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ వద్ద భూమిలేని కుటుంబాలుగా నమోదు కాబడిన వారందరినీ ఈ పునరావాస పాలసీ ముసాయిదలో ప్రాజెక్టు ప్రభావిత వ్యక్తులుగా పరిగణించి వారికి జీవనోపాధుల పునర్వ్యవస్థీకరణ క్రింద తగు చర్యలు తీసుకొనబడును. ఇందుకు అనుగుణంగా వారికి పెన్షన్లు మరియు ఇతర జీవనోపాధులు తదితర అంశాల ప్రయోజనాలను అందచేయుట అనేది పర్యవేక్షించబడుతుంది. 2018 జులై 15 నాటికి మొత్తము భూమిలేని వ్యవసాయ కుటుంబాల సంఖ్య 21374 గా గుర్తించడం జరిగింది.

రాజధాని నగర ప్రాంతంలో ఉన్నటువంటి ఈ భూమిలేని వ్యవసాయ కూలీలు సమీకృత జీవనోపాధుల పునర్వ్యవస్థీకరణ ప్రయోజనాలను పొందడానికి అర్హులు. అవి (1) పది సంవత్సరాలపాటు కుటుంబానికి నెలవారీ రూ.2500/- పెన్షన్ మరియు ద్రవ్యోల్బణం ఆధారిత పెరుగుదల (2) మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామీ పథకం కింద సాలుసరి 365 రోజుల పనిదినాల కల్పన (3) నూతన వాణిజ్యమును ప్రారంభించుకొనడం కొరకు వడ్డీ రహిత ఋణాలు మంజూరు(4) నైపుణ్యాల అభివృద్ధికై శిక్షణా కార్యక్రమములలో పాల్గొనుట (5) సబ్సిడిపై ఆహారం (6) అధీకృత సదుపాయాల ద్వారా ఉచిత వైద్య, విద్య సౌకర్యాలు. ఈ జీవనోపాధుల పునర్వ్యవస్థీకరణ ప్రయోజనాలను అన్నింటినీఅందుకున్న సందర్భంలో భూమిలేని కార్మికులు వారి కుటుంబాలు రాజధాని ప్రకటనకు పూర్వము ఉన్నటువంటి ఆర్థిక

స్థితిలో సమానముగా లేదా ఉన్నతస్థాయిలో ఉండగలరు . అయినప్పటికీ ఎవరైతే ఈ పునర్వ్యవస్థీకరణ జీవనోపాధులను అందుకోవడంలో వైఫల్యం చెందుతారో వారియొక్క పరిస్థితి రాజధాని పూర్వస్థాయికంటే భిన్నంగా ఉండవచ్చును.
ప్రపంచ బ్యాంకు యొక్క విధానము ప్రకారం ఈ ఇచ్చారహిత పునరావాసము అనేది ప్రాజెక్టు ప్రభావిత వ్యక్తులు వారియొక్క జీవనోపాధుల అభివృద్ధికి, వారి జీవన ప్రమాణాల అభివృద్ధికి, కనీసము వాస్తవిక పరిస్థితుల ప్రకారము తొలగింపుకి పూర్వ పరిస్థితి పునరుద్ధరణ లేదా ప్రాజెక్టు ప్రారంభమునకు ముందున్న పరిస్థితి ఏదయితే అది ఎక్కువ అనే ప్రాతిపదికన అభివృద్ధి చేయటం కొరకై ఉద్దేసించినది . ఈ ఆశయ సాధనకుగాను ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ వారు తీసుకునే చర్యలకు అదనముగా పునరావాస పాలసీ ముసాయిదలో అందరు భూమిలేని కార్మికులను చేర్చడం జరిగింది . అత్యంత అవసర పరిస్థితులలో (వల్నరబుల్) ఉన్న భూమిలేని కుటుంబాల యొక్క గుర్తింపు వారికి అందచేయవలసిన అదనపు సహకారములను వారిని మరలా రాజధాని ఏర్పాటు ప్రకటనకు పూర్వస్థితికి తీసుకుని వచ్చుట ముఖ్య కార్యాచారనగా చేపట్టడం జరిగింది . ఇందులో భాగముగా ఈ క్రింది రకాల భూమిలేని కుటుంబాల గుర్తింపు చేపట్టి అత్యవసర కుటుంబాలుగా (వల్నరబుల్) వర్గీకరించారు. (1) స్త్రీ కుటుంబ పెద్దగా ఉన్న కుటుంబాలు (2) అంగవైకల్యంతొ వున్నా వ్యక్తుల కుటుంబాలు (3) తీవ్ర వ్యాధులతో ఉన్న కుటుంబాలు (4) పెద్ద వయసుతో ఉంది ఎలాంటి పని చేయలేని వారున్న కుటుంబాలు (5) APCRDA వారు ఇచ్చే పెన్షన్ మినహా ఇతర ఆదాయంలేని కుటుంబాలు (6) APCRDA వారు ఇచ్చే పెన్షన్ మాత్రమే పొందుతున్న షెడ్యూలు కులములు / తెగల కుటుంబాలు.
నిర్దేశిత తేది నాటికి ఉన్నటువంటి 21374 భూమిలేని కుటుంబాలను ప్రమాదకర స్థితిలో (వల్నరబుల్)ఉన్న భూమిలేని కూలీల కుటుంబాల గుర్తింపుకొరకు ఒక సర్వే APCRDA ఆధ్వర్యంలో నిర్వహించబడినది . దీని ప్రకారము APCRDA జూన్-జూలై2018 మాసాలలో రాజధాని ప్రాంతంలోని 25 గ్రామాలలో 857 అత్యవసర (వల్నరబుల్) భూమిలేని పేదల కుటుంబాలను గుర్తించింది. రాజధాని ప్రాంతంలోని ఇతర భూమిలేని కూలీలకు అమలుచేసినవిధంగానే APCRDA ఈ గుర్తించబడిన 857 కుటుంబ అవసరాలకు తగిన విధముగా అదనపు చర్యలను తీసుకోవడం జరిగింది . (1) గుర్తించబడినవారికి అదనపు సహాయం ఏర్పరచటం (2) ఉద్యోగాలకు తగిన విధముగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ (3) రాజదాని ప్రాంతమంతటిలోను లభ్యమయ్యే వివిధ ఉద్యోగావకాశాలు వాటి వివరాలు డాష్ బోర్డ్ నిర్వహించటం (4) ఇతర ప్రాంతంలో పనులకు వెళ్ళే స్త్రీలకు సురక్షిత ప్రజా రవాణా వ్యవస్థను ఏర్పరచటం (5) రాజధాని నగర ప్రాంత సమీప ప్రాంతములలో మహాత్మాగాంధీ NREGA కింద ఎక్కువ ఉపాధి పనులను కల్పించుట.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ సహకారముతో స్థానికంగా ప్రస్తుతం ఉన్న స్వయం సహాయక బృందాల తోడ్పాటుతొ గుర్తించిన కుటుంబాలకు పైన తెలిపిన సహాయ చర్యలను, అవకాశాలను అందించుట. ప్రధమంగా ఈ అత్యవసర (వల్నరబుల్) స్థితిలో యున్న కుటుంబాలవారికి అమలుచేస్తున్న వివిధ కార్యక్రమాల సర్వేక్షణ పరిశీలన నిర్వహించుట (1) గుర్తించబడిన అత్యవసర (వల్నరబుల్) భూమిలేని కుటుంబాలకు వారి జీవనోపాధులపెంపుకు అదనపు అవకాశాలను కల్పించుట (2) ప్రస్తుతం ఉన్న అవకాశాలను అంది పుచ్చుకోవడంలో ఉన్న అవాంతరాలు పరిష్కరించుట . ద్వితీయంగా కాలానుగుణముగా ఈ భూమిలేని కూలీల కుటుంబాల సంఖ్యను తగ్గించడానికి అవసరమైన చర్యలను తీసుకోవటం మరియు తృతీయముగా కమ్యూనిటీతో కలసి సావకాశముగా అదనపు సహాయం కావలసిన కుటుంబాలను గుర్తించటం , కాలానుగుణంగాతీసుకునే చర్యలవలన జీవనోపాధుల కల్పనవల్ల క్రమముగా ఈ అత్యవసర (వల్నరబుల్) స్థితిలో ఉన్న

భూమిలేని కూలీ కుటుంబముల సంఖ్య తగ్గుతుంది . ఈ విధమైన నిరంతర పరిశీలన వలన, స్వయం సహాయక బృందాల తోడ్పాటుతోనూ, నిరంతర సంప్రదింపులవలనను ఈ అత్యవసర (వల్నరబుల్) స్థితిలోనికి జారిపోయే కుటుంబాల వివరాలు తెలుసుకోవడానికి వారిని సకాలములో గుర్తించడానికి వీలవుతుంది.

<u>సంప్రదింపులు – సమాచారం</u>

2014 సంవత్సరం నుంచి రాజధాని నగర ప్రాంత అభివృద్ధి విషయమై , మాస్టర్ ప్లాన్ తయారీ దశ నుంచి వేలాది సంప్రదింపులు నిరంతరాయంగా జరిగినవి . నేటికి కూడా జరుగుతున్నాయి . ఈ సంప్రదింపులు అనేక రూపాలలో నిర్వహించబడినాయి. తొలినాళ్ళలో యధాలాపముగాను, గ్రామాలలో ఇంటింటి సమావేశాల రూపంలో, సామాజిక సమావేశములుగాను, ఆ తదనంతర కాలములో భూసమీకరణ విధానము ప్రణాళికాబద్ధంగా ప్రారంభించినపుడుచక్కగా ప్రణాళిక చేయబడి , దస్త్రాల రూపంలోనూ వందలాది లబ్దిదారుల భాగస్వామ్యంతోను నిర్వహించబడినాయి. పలుగ్రామాలలోని ప్రాజెక్టు సమాచార కేంద్రముల ఏర్పాటు చేయటంద్వారా గ్రామస్తులు , రాజధాని ప్రాంత వాసులు కోరినప్పుడు నిరంతర సంప్రదింపులకు అవకాశము కలిగినది. సంప్రదింపులు వ్రాతపూర్వకముగాను, వ్యక్తిగాతముగాను, ఫోన్ల ద్వారాను, తెలుగు మరియు ఆంగ్లభాషలలో నిర్వహించబడినాయి. ఈ సంప్రదింపులు విస్తృతముగా అచ్చు కాగితాలరూపంలో, వార్తాపత్రికల రూపంలో, రేడియో, వీడియో, అంతర్జాలము మరియు సోషల్ మీడియా గ్రూపులద్వారా నిర్వహించబడినాయి . రాజధాని నగర రూపాంతర దాస మొత్తములో వివిధ దశలలో ఈ సంప్రదింపులు నిర్వహించడం జరిగింది . ముఖ్యముగా:

1. మాస్టర్ ప్లాన్ తయారి మరియు నోటిఫికేషన్ ఫిబ్రవరి 2016 లో మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్ జరిగే పర్యంతం విస్తృత స్థాయిలో మాస్టర్ ప్లాన్ విషయమై చర్చలు సంప్రదింపులు జరిగినవి.
2. రాజధాని నగర అభివృద్ధి కార్యక్రమ ప్రకటన – భూసమీకరణ పథకం – 2015 జనవరి 1 నుండి భూసమీకరణ పథకం అధికారికముగా ప్రారంభమయినది . 2014 సెప్టెంబర్ మాసములో భూసమీకరణ పథకం యొక్క ముందస్తు సంప్రదింపులు ప్రారంభం అయినాయి . నూతన రాజధాని నగర అభివృద్ధిగురించి వందలాది ప్రత్యేక కార్యక్రమాలు ఈ ప్రాంతీయులకు తెలియచేస్తూ ప్రారంభం అయినాయి. వేర్వేరు సమయాలలో ఉదయం, సాయంత్రం వేర్వేరు ప్రాంతాలలో ఈ సంప్రదింపులు జరపడానికి అనేక చర్యలు తీసుకొనబడినాయి. 2015 వరకు ఈ సంప్రదింపులు కొనసాగినాయి. భూయజమానులకు ఈ పథకం యొక్క వివరాలను ఈ సమావేశములలో వివరించడం జరిగింది. ఈ సమావేశములయొక్క సారాంశం, సలహాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ఈ పథకానికి సవరణలు , ఎంటైటిల్ మెంట్ మాట్రిక్స్ లను , రిటర్నబుల్ ప్లాట్ యొక్క విస్తీర్ణం వివిధ రకములుగా ప్రభావితం కాబడే వ్యక్తుల విషయములను ఆలోచించటం జరిగింది. ఈ సంప్రదింపుల వలన ముందుగా ఈ కార్యక్రమములో చేరడానికి ఆసక్తి చూపని రైతులు చేరినారు . సంప్రదింపుల వలన ఈ కార్యక్రమము యొక్క నమూనాలోను మార్పులు జరిగినవి. ఉదాహరణకు (ఎ.) జీవనోపాధుల పునరుద్ధరణ లబ్ది పాకేజీ (బి.) రైతుల అభ్యర్ధన మేరకు వేర్వేరు రకాల పాకేజీలు మెట్ట భూములకు , భూగర్భజలములతో సాగు కాబడే భూములు (జరీబు) మరియు సి.సంప్రదింపుల కాలంలోనూ మరియు LPS ముందర కాలంలోనూ APCRDA ఇతర ప్రాంతాలలో విస్తృతంగా ఇండియాలోను (ముంబై, గుజరాత్, సింగపూర్) దేసాన్తరంలోను కొందరు ఇతరులతో కలసి పర్యటించి ఇతరుల అనుభవాలు , గతకాలపు అనుభవాలు కలగలిపి భూసమీకరణ పథకంయొక్క ప్రయోజనాలను, సవాళ్లు సమస్యలను విస్తృతంగా అధ్యయనం చేసి అర్థం చేసుకున్నారు.
3. భూసమీకరణ పథకం ప్రకారం - భూసమీకరణ పథకంలో చేరుటకుగాను వేలాది సంప్రదింపులు

భూమి యజమానులతోను, భూమిలేని కూలీలతోను రిటర్న్ బుల్ ప్లాట్ల కేటాయింపు చేసే పర్యంతం వారు ఆమోదించే పర్యంతం నిర్వహించబడినాయి. 2018 సంవత్సరం మధ్యవరకూ భూసమీకరణ పథకంలో చేరిన 30000 మంది రైతులతో వివిధ సందర్భాలలో వేర్వేరు సమయాలలో వారు గ్రామంలో ఉన్నప్పుడు నేరుగాను, లేదా గ్రామాన్తరంలో ఉన్నప్పుడు ఆబ్సేంటీ సమాచారంగాను సంప్రదింపులు నిర్వహించడం జరిగింది.

4. ఎల్.అ.ఆర్.ఆర్. చట్టం 2013 క్రింద సామాజిక ప్రభావముల అంచనా పై సంప్రదింపులు
   ఎల్.అ.ఆర్.ఆర్. చట్టం 2013 ప్రకారము, భూసేకరణ చేయు విధానముపై జిల్లా యంత్రాంగం వారు ప్రజలతో సంప్రదింపులు, సామాజిక ప్రభావముల అంచనాపై ప్రజలతో సంప్రదింపులు హియరింగులు నిర్వహించుటద్వారా వారి వాదనలు వినటం పలు గ్రామాలలో జరుగుతున్నది. మరికొన్ని గ్రామాలలో స్వతంత్ర కన్సల్టెంట్ల ద్వార ఈ కార్యక్రమము జరుగుతున్నది . ఈ సంప్రదిమ్పులయొక్క సారాంశం యావత్తు APCRDA వెబ్ సైటునందు ఉంచబడినది.ఈ ఎల్.అ.ఆర్.ఆర్. చట్టం 2013 అనుసరించిన విదివిదానములు యావత్తు అనేక పర్యాయములు నోటిఫై చేయబడినది.

5. రెగ్యులర్ గ్రీవెన్స్ రిడ్రేసల్ సమావేశాలు - APCRDA ప్రతివారము ఫిర్యాదులు / ఇబ్బందులు పరిష్కార సమావేశాలను నిర్వహిస్తూ భూయజమానులకు భూసమీకరణ కార్యక్రమములోను అమరావతి అభివృద్ధి కార్యక్రమంలోనూ ఎదురవుతున్న ఇబ్బందులను / వారి ఫిర్యాదులను పరిష్కారం చేస్తున్నది.
6. ప్రాజెక్టు సమాచార కేంద్రములు – చక్కగా నియమించబడిన ప్రాజెక్టు సమాచార కేంద్రాలను ప్రజలయొక్క ఇబ్బందులను ఫిర్యాదులని సంబంధిత రిజిస్టర్ లలో నమోదు చేయిస్తూ నిర్వహిస్తున్నారు. సేఫ్గార్డ్స్ డాకుమెంట్లను ప్రాజెక్టు సమాచార కేంద్రాలలో అందుబాటులో పెట్టటం జరిగింది. సేఫ్గార్డ్స్ డాకుమెంట్ల ముఖ్య భాగాలు అంతర్జాలంలో, ప్రాజెక్టు సమాచార కేంద్రాలలో తెలుగు మరియు ఆంగ్ల భాషలలో తయారుచేసి ప్రజలకు అందుబాటులో ఉంచబడగలవు.
7. భూసమీకరణ కార్యక్రమం కొనసాగు సమయమున, భూసేకరణ కార్యక్రమ నిర్వహణలోను వివిధరకాల సమావేశాలు, గుర్తించబడిన లబ్దిదారుల సమూహాలతో సమావేశాలు నిరంతరాయంగా ప్రాజెక్టు సమాచార కేంద్రాలలో APCRDA కార్యాలయంలో నిర్వహించబడుతుంటాయి.
8. సేఫ్గార్డ్స్ డాకుమెంట్లు: ప్రపంచబ్యాంకు ప్రాజెక్టు తయారీ విషయమై అవసరమైన విధముగా అదనపు సంప్రదింపులు సమావేశములు నిర్వహించటం జరుగుతున్నది. ముఖ్యముగా సేఫ్గార్డ్స్ డాకుమెంట్ల తయారీ మరియు పరిష్కారముల కొరకు ఈ సమావేశాలు జరుగును . వైవిధ్యభరితమైన సమూహములతో లబ్దిదారులతో ప్రత్యేక సంప్రదింపులను పర్యావరణ మరియు సామాజిక నిర్వహణ ఫ్రేంవర్క్; పర్యావరణ ప్రభావ అంచనా, మరియు అనుబంధ పర్యావరణ నిర్వహణ ప్రణాళికల తయారీకి ప్రతేకించి రోడ్లు మరియు వరద నిర్వహణ పనులకుగాను నిర్వహించడం జరిగింది. ఈ పునరావాస పాలసీ ముసాయిదా మరియు అనుబంధ పునరావాస కార్యాచరణ ప్రణాళిక రోడ్లకు, వరద నిర్వహణ చర్యలకు తయారు చేయడమైనది. 2017 సంవత్సరంలో మరియు 2018 లో ప్రాజెక్టు తయారీ పురోగతి సమయంలోను ప్రపంచ బ్యాంకు వారితో సంప్రదింపులు నిర్వహించబడినవి.

సమాచార ప్రచారము: APCRDA వారు ఒక సమాచార వ్యవస్థను / సంస్థను ప్రచారం కొరకు తీసుకోవటం జరిగినది. సదరు సంస్థ కార్య కలాపాలు (1) వీడియోల తయారీ, ప్రింటెడ్ సమాచారము (కరపత్రాలు, పోస్టర్లు, బానర్లు) రేడియో, టి.వి. కార్యక్రమముల ద్వారా ప్రచారము(తెలుగు మరియు ఇంగ్లీషులో, అన్ని భాషలలో)అమరావతి రాజధాని నిర్మాణము, పురోగతి ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టు (ii)

తరచుగా ఆధునీకరించబడే వెబ్సైటు (iii) వివిధ భాషలలో సామాజిక మాధ్యమాలలో క్షేత్రస్థాయి సమాచారం అందించుట.

ఫిర్యాదు పరిష్కార విధానము: APCRDA చేత మొత్తం రాజధాని నగరానికి ఒక బలమైన ఫిర్యాదు పరిష్కార విధానం ఏర్పాటు చేయబడింది. ఈ విధానం ఎన్నో భౌతిక, వెబ్-ఆధారిత మరియు టెలిఫోనిక్ చానెళ్లను ఫిర్యాదుల స్వీకరణ, వాటి నమోదు చేయుటకు తోడ్పడతాయి. వాటిలో భాగంగా (i) 'మీ కోసం' – రాష్ట్రవ్యాప్తంగా సింగిల్ విండో, ఫిర్యాదులను స్వీకరించడానికి అంతర్జాల ఫ్రేమ్వర్క్, అమరావతి సంబంధిత ఫిర్యాదులకు APCRDA తో సహా అన్ని ప్రభుత్వ విభాగాలను కవర్ చేస్తుంది. ఫిర్యాదులను సంబంధిత విభాగానికి పంపిస్తుంది, (ii) పౌరులకు అందుబాటులో కంపీటేంట్ అధారిటీ నగరవ్యాప్తంగా అన్ని జోనల్ కార్యాలయాలలో ఫిర్యాదులు స్వీకరించుటకు సిద్ధంగా ఉంటారు . డిప్యూటీ కలెక్టర్ నేతృత్వంలోని 13 యూనిట్లు ఉన్నాయి. ప్రతి సోమవారం, ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారం కొరకు సమావేశం APCRDA కార్యాలయాల వద్ద జరుగుతుంది, (iii) ప్రత్యేక అంతర్జాల విధానం ద్వారా APCRDA ఫిర్యాదు స్వీకరణ నిర్వహించబడుతుంది. (iv) కాల్ సెంటర్ - ఒక టోల్ ఫ్రీ సంఖ్య '1100' ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు అందించిన సౌకర్యం. దీని ద్వారా ఫిర్యాదులు నేరుగా APCRDA లో నమోదు జరుగుతుంది. (v)అమరావతి నగర అభివృద్ధి పురోగతిపై సమాచారం అందించే "మన అమరావతి" అనే మొబైల్ ఆప్. ఇందులో ఫిర్యాదు పరిష్కారం కోసం ఒక అంతర్నిర్మిత అప్లికేషన్ కలిగి ఉంటుంది. అదనంగా, ప్రతి గ్రామంలో ఒక ప్రాజెక్ట్ సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రజలకు, గ్రామస్తులకు సమాచారం అందించడానికి శిక్షణ పొందిన సంబంధిత గ్రామాల నుండి విద్యావంతులైన యువత సమాచార సహాయకులుగా పనిచేస్తూ కావలసిన సమాచారాన్ని ఇవ్వడం జరుగుతుంది. ఈ సమాచారం ప్రాజెక్టుల పురోగతి, ఫిర్యాదు పరిష్కార విధానం మీద బ్రోచర్లు, పత్రాలు, కరపత్రాలు (అన్నింటికీ ఆంగ్లంలో మరియు తెలుగు ) రూపంలో ప్రజలకు అందుబాటులో వుంటాయి. ఒక లాగ్ బుక్ ప్రతి ప్రాజెక్ట్ సమాచార కేంద్రంలో గ్రామస్థుల సమస్యలను , ఫిర్యాదులను, సలహాలను, రిజిస్టర్ చేసుకోవడానికి ఉంచబడుతుంది.

APCRDA, ఫిర్యాదుల పరిష్కారాల కోసం బహుళ విధానాలను రాజధాని నగర ప్రాంతాల ప్రజలకు వారి ఫిర్యాదులను వ్యక్తం చేయడానికి ఏర్పాటు చేసింది . అవే ప్రాజెక్టు ప్రభావిత ప్రజలయొక్క సమస్యలను పరిష్కరించడానికి ప్రాజెక్ట్ స్థాయి GRM గా ఉపయోగించబడతాయి మరియు ప్రపంచ బ్యాంకు ద్వారా పర్యవేక్షణ చేయబడతాయి. సంయుక్త ఫిర్యాదు పరిష్కార విధానం గందరగోళం తగ్గిస్తుంది మరియు, సమర్ధవంతంగా ఫిర్యాదుల ప్రతిస్పందనకు ప్రోత్సహిస్తుంది.

ప్రాజెక్టు అమలు విధానం మరియు అనుభవాన్ని బట్టి ఈ పాలసీ ముసాయిదను అవసరమైనప్పుడు నవీకరిస్తారు. అదే విధంగా నూతన ప్రభావిత ప్రజలను, మరియు మార్పులను ఈ పాలసీ విధాన నిబంధనల్లో అవసరమైన విధంగా, బ్యాంకు వారి దృష్టికి తెచ్చి వారి ఆమోదం పొందిన పిమ్మట పాలసీలో మార్పులు చేయటం జరుగుతుంది.